# ఆందోళన పడొద్దు..అందరికీ డబుల్ బెడ్రూమ్‌లు

- కొత్తగా మరో లక్ష మందికి ఇస్తాం
- ఎన్నికల ప్రచారంలో మంత్రి తలసాని వెల్లడి



ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి తలసానికి మద్దతు తెలుపుతున్న సిఖ్కులు

అమీర్‌పేట్, అక్టోబర్ 20 : తెలంగాణ ప్రభుత్వం మరో లక్షల బడుల్ బెడ్రూమ్ నిర్మాణాలు చేపట్టనుందని మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ వెల్లడించారు. ఇప్పటివరకు 70 వేల డబుల్ ఇండ్లు పంపిణీ చేయగా, 30 వేల నిర్మాణాలు తుది దశకు చేరుకున్నాయన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఇటీవలే మరో లక్ష ఇండ్ల నిర్మాణాలు జరుగుతాయని ఇచ్చిన హామీ మేరకు. దరఖాస్తులు చేసకున్న అందరికీ ఇండ్లు వస్తాయని, ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు. దళిత బంధు, బీసీ రుణాల వంటి పథకాలు నిరంతరం కొనసాగుతాయని వెల్లడించారు. అర్హులన ప్రతిఒకరికి ప్రభుత్వ పథకాలు అందేలా తన వంతు కృషి చేశానని, ఇకపై కూడా నిరంతారయంగా ఈ పథకాలు కొనసాగుతాయని, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతిఒకరికి ఈ పథకాలను వర్తింపజేందుకు తాను కృషి చేస్తానన్నారు. అర్హులను ఎంపిక చేసేందుకు పూర్తి పారదర్శకతతో పని చేస్తున్నామని, ఇటీవల పంపిణీ జరిగిన డబుల్ బెడ్రూమ్‌లు వివిధ పక్షాలకు చెందిన కార్యకర్తలకు కూడా అందాయని గుర్తు చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ శుక్రవారం బల్కంపేట పరిసరాలతో పాటు సుప్రభాత్ నగర్, బీజేఆర్‌నగర్-1, శ్రీరామ్‌నగర్‌లలో మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారి, డివిజన్ అధ్యక్షులు ఎం.హనుమంతరావుతో పాటు వందలాదిగా తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సారధ్యంలోని తెలంగాణ సర్కార్ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ఏకకాలంలో ముందుకు తీసుకుపోతున్నాయన్నారు. తెలంగాణ రాక ముందు సనత్‌నగర్ నియోజకవర్గం స్థితిగతులకు ఇప్పటి పరిస్థితులతో పోల్చిచూస్తే విషయం తేలిపోతుందన్నారు. గడిచిన పదేళ్ల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన ప్రగతిని పరిశీలిస్తే తెలంగాణ వచ్చిన తరువాత చోటు చేసుకున్న అభివృద్ధి ఎంతో తెలుస్తోందన్నారు. తన దృష్టికి వచ్చిన ఎటువంటి సమస్యలనైనా పరిష్కరించేందుకు మొదటి ప్రాధాన్యతనిచ్చానని తెలిపారు. నియోజకవర్గంలో రోడ్లు, డ్రైనేజీ, మంచినీటి వసతులకు అత్యధిక ప్రాముఖ్యతనిచ్చునట్టు తెలిపారు.



ఎన్నికల ప్రచారానికి వస్తున్న మంత్రి తలసానికి స్వాగతం పలుకుతున్న బీఆర్ఎస్ పార్టీ మహిళా నాయకులు

**అడుగడుగునా మంగళహారతులు..**

మంత్రి తలసాని ప్రచార కార్యక్రమానికి ప్రజల నుండి అనూహ్య స్పందన లభిస్తోంది. బీజేఆర్‌నగర్, రేణుకానగర్‌లతో పాటు తాను పర్యటించిన ప్రతి ప్రాంతంలో మహిళలు తమ ఇళ్ల వద్ద తలసాని రాకకోసం ఎదురు చూస్తూ మంగళహారతులతో స్వాగతం పలికారు. ఇంతలా అభివృద్ధి చేసిన మంత్రి తలసానికి కాకపోతే.. మరెవరికి ఓటు వేస్తామంటూ.. మహిళలు, పురుషులు ముక్తకంఠంతో అడుగడుగునా తమ మద్దతు తెలుపుతూ ప్రచార పర్వంలో ఉత్సాహాన్ని రేకెత్తించారు. రేణుకానగర్‌లో పెద్దసంఖ్యలో నివాసమున్న సిఖ్ కుటుంబాలు మొత్తం రోడ్లపైకి వచ్చి తమ మద్దలు పలికాయి. తనకు మద్దతు పలకేందుకు పెద్దసంఖ్యలో వస్తున్న బల్కంపేట పరిరాల ప్రజలకు మంత్రి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.



మాజీ కార్పొరేటర్ ఎన్.శేషుకుమారితో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి తలసాని

## తలసానికి మద్దతుగా ఇంటింటి ప్రచారం



బోలక్‌పూర్‌లో ఇంటింటికీ తిరుగుతూ ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 20 : పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలుచేస్తున్న బీఆర్ఎస్ సర్కారు మళ్లీ అధికారంలోకి వస్తుందని బన్సీలాల్‌పేట్ కార్పొరేటర్ కే హేమలత అన్నారు. శుక్రవారం సోమప్పమఠం, అరుణ్‌జ్యోతి కాలనీలలో ఆమె ఇంటింటి ప్రచారంలో పాల్గొన్నారు. సనత్‌నగర్ నియోజకవర్గంలో రాష్ట్ర మంత్రి తలసాని అనేక అభివృద్ధి పనులు చేపట్టారని, వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్‌కే మద్దతు ఇవ్వాలని ఆమె కోరారు. బీఆర్ఎస్ నాయకులు కే లక్ష్మీపతి, ప్రేమ్‌కుమార్, ఫహీమ్, భరత్‌కుమార్, జ్ఞాని, సురేశ్ తదితరులు పాల్గొన్నారు. భోలక్‌పూర్‌లోని సుందర్ నగర్ బస్తీలో శుక్రవారం ఇంటింటి ప్రచారం చేపట్టి బీఆర్ఎస్‌కే మద్దతు ఇవ్వాలని అభ్యర్థించామని డివిజన్ బీఆర్ఎస్ కార్యదర్శి ఎం.మహేందర్, నాయకులు ఏసూరి మహేశ్వర రావు తెలిపారు. జి.నర్సింహ, శాహెద్, శ్రీనివాస్ డ్, దస్తగిర్ పాశా, శ్రీకాంత్‌రెడ్డి, ప్రసాద్, శ్రీరాములు పాల్గొన్నారు.



సోమప్పమఠంలో ప్రచారం నిర్వహిస్తున్న కార్పొరేటర్ హేమలత, పార్టీ నేతలు






## ఫోన్ల దొంగలు అరెస్ట్..



సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న ఏసీపీ రామలింగరాజు

బేగంపేట్ అక్టోబర్ 20: పాదచారుల చేతుల్లో నుంచి ఫోన్లు లాక్కుని పారిపోతున్న ఇద్దరు పాత నేరస్తులను బేగంపేట్ పోలీసులు అరెస్ట్ చేశారు. నిందుల నుంచి 9 ఫోన్‌లు, ఒక ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. శుక్రవారం బేగంపేట్ పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఏసీపీ రామలింగరాజు వివరాలు వెల్లడించారు. బోయినపల్లి హస్మత్‌పేట్‌కు చెందిన బి. అనిల్(40) బండారి కృష్ణ(23) కలిసి పెరేడ్‌గ్రౌండ్స్ పరిసర ప్రాంతాల్లో ఫోన్లను చోరీ చేస్తున్నారు. ఒంటరిగా ఫోన్‌లలో మాట్లాడుతూ.. వెళ్లే వారిని టార్గెట్ చేసి వారి చేతుల్లోంచి ఫోన్‌లు లాక్కొని పారిపోతారు. ఇటీవల బేగంపేట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నాలుగు ప్రాంతాల్లో ఫోన్‌లు చోరీ చేశారు. ఫిర్యాదు అందుకున్న బేగంపేట్ పోలీసులు వాహనాల తనిఖీల్లో భాగంగా అనుమానాస్పదంగా కనిపించిన బండారి కృష్ణను, అనిల్‌ను అదుపులోకి తీసుకోని విచారించారు. దీంతో వారు చేసిన చోరీలను అంగికరించారు. బి. కృష్ణ ఒక హత్య, మరో చోరి కేసులో నిందితుడని ఏసీపీ తెలిపారు. ఈ సమావేశంలో బేగంపేట్ ఇన్‌స్పెక్టర్ భాస్కర్, డీఐ మల్లేశంలు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులకు ఓటరు నమోదుపై అవగాహన



సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ వద్ద వీధి వ్యాపారులకు ఓటరు నమోదుపై అవగాహన కల్పించిన జీహెచ్ఎంసీ అధికారులు

బన్సీలాల్‌పేట్, అక్టోబర్ 20 : వీధి వ్యాపారులకు ఓటరు నమోదుపై జీహెచ్ఎంసీ అధికారులు అవగాహన కల్పించారు. బేగంపేట్ సర్కిల్ యూసీడీ డీపీఓ నీరజాదేవి, ఖైరతాబాద్ సర్కిల్ డీపీఓ దామోదర్‌రెడ్డిలు తమ సిబ్బందితో కలిసి శుక్రవారం సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పరిసరాలలో ఉన్న వీధి వ్యాపారులతో మాట్లాడారు. ఈ నెల 30 వరకు అవకాశం కల్పించామని, ఆఫీసుల చుట్టూ తిరిగే ఇబ్బంది లేకుండా జీహెచ్ఎంసీ యాప్ ద్వారా నమోదు చేసుకోవచ్చని అన్నారు. ఉదయం నుంచి రాత్రి వరకు రోడ్డు పక్కన వ్యాపారం చేసుకునే వారు రాజ్యాంగబద్ధంగా లభించిన ఓటు హక్కు వినియోగించుకోవాలని కోరారు. సికింద్రాబాద్ టౌన్ వెండర్స్ కమిటీ అధ్యక్షుడు జేమ్స్ జాన్, సభ్యులకు జీహెచ్ఎంసీ యాప్ డౌన్‌లోడ్ చేయించి, ఎలా ఓటరు నమోదు చేయాలో వారు వివరించారు.


